**BLUE PRINT FOR TELUGU – Andhra (107) FOR THE ACEDEMIC YEAR 2021 -22**

**AS PER THE NOTES & ORDERS GIVEN BY CBSE.**

# CLASS - XII: 2021-22. TEXT BOOK AMARADHAMAM PUBLISHED BY INTERMEDIATE VIDYAMANDALI ANDHRAPRADESH – MAY - 2018

## TERM – I

## BLUE PRINT

**CLASS –XII** **MAX MARKS - 40** **TIME: 90 MTS**

**1.అన్ని ప్రశ్నలు బహుళైచ్ఛిక (MCQ) ప్రశ్నలు.**

**2.ప్రతి ప్రశ్నకు ఒక (1) మార్కు కేటాయించబడినది.**

**3.మొత్తం 50 ప్రశ్నలు – 40 మార్కులు ( internal choice )**

| వ.సంఖ్య | బోధనాంశములు/ పాఠ్యాంశములు | బహుళైచ్ఛిక ప్రశ్నలు | ప్రశ్నల సంఖ్య | మొత్తం మార్కులు |
|---|---|---|---|---|
| 1 | SECTION -- A<br>అపరిచిత గద్యాంశము<br>రెండు గద్యాంశములలో ఒక దానిని ఎన్నుకుని జవాబులు వ్రాయాలి | బహుళైచ్ఛిక ప్రశ్నలు | 5 (5×1 =5) | 5మా |
| | పరిచిత గద్యాంశము (ఇవ్వబడిన సిలబస్ లోని గద్య పాఠముల నుండి) | బహుళైచ్ఛిక ప్రశ్నలు | 5 (5X1=5) | 5మా |
| 2 | SECTION -- B<br>వ్యాకరణాంశాములకు ప్రశ్నలు (ఇవ్వబడిన వ్యాకరణ సిలబస్ నుండి) | బహుళైచ్ఛిక ప్రశ్నలు ( అన్ని విభాగాలలో internal choice ) | 15 (10X1= 10)<br>ఛందస్సు ( మూడు ప్రశ్నలు రెండు ప్రశ్నలకు జవాబులు వ్రాయాలి )<br><br>అలంకారాలు ( మూడు ప్రశ్నలు రెండేంటికి మాత్రమే జవాబులను వ్రాయాలి )<br><br>సమాసాలు ( మూడు ప్రశ్నలు రెండింటికి మాత్రమే జవాబులను వ్రాయాలి )<br><br>జాతీయాలు వాటికి సరైన అర్థం లేదా వాక్యప్రయోగం గుర్తించాలి | 10 మా<br><br>2 × 1 = 2<br><br>2 × 1 = 2<br><br>2 × 1 = 2 |

| | | | | |
|---|---|---|---|---|
| | | | ( మూడుప్రశ్నలు రెండింటికి మాత్రమే జవాబులను గుర్తించాలి )<br><br>సామెతలు అర్థం తెలపాలి<br>( మూడు ప్రశ్నలు రెండింటికి మాత్రమే జవాబులను గుర్తించాలి ) | 2 × 1 = 2<br><br>2 × 1 = 2 |
| 3. | SECTION -- C<br>సాహిత్య విభాగము (ఇవ్వబడిన సిలబస్ లోని గద్య, పద్య పాఠములు, ఉపవాచకముల నుండి) | బహుళైచ్ఛిక ప్రశ్నలు<br>(nternal choice ) | 25<br>గద్యభాగ ప్రశ్నలు 6<br>5 ప్రశ్నలకు జవాబులు వ్రాయాలి<br><br>పద్యభాగ ప్రశ్నలు 6<br>5 ప్రశ్నలకు జవాబులు వ్రాయాలి<br><br>ఉపవాచకం ( నందిని ) 6 ప్రశ్నలు<br>5 ప్రశ్నలకు జవాబులు రాయాలి<br>సాహిత్యం<br><br>Literature<br>7 ప్రశ్నలు<br>5 ప్రశ్నలకు జవాబులు వ్రాయాలి<br><br>50 ప్రశ్నలు | 20 మా<br><br>5 × 1 = 5<br><br>5 × 1 = 5<br><br>5 × 1 = 5<br><br>5 × 1 = 5<br><br>మొత్తం మార్కులు 40 |

**MODEL PAPER FOR TELUGU – Andhra (107) FOR THE ACEDEMIC YEAR 2021 -22**

**TERM – I**

**CLASS – XII (107)** **MAX MARKS – 40** **TIME: 90 MTS**

---

**1. అన్ని ప్రశ్నలు బహుళైఛ్ఛిక (MCQ) ప్రశ్నలు.**

**2. ప్రతి ప్రశ్నకు ఒక (1) మార్కు కేటాయించబడినది.**

**3. మొత్తం 50 ప్రశ్నలు – 40 మార్కులు**

**భాగము -- ఎ. (Comprehension 10 Marks)**

**i . ) .క్రింది గద్యాన్ని చదివి దిగువ ఇచ్చిన ప్రశ్నలకు తగిన సమాధానం ఎన్నుకొని రాయండి. 5×1=5**

విద్వాన్ విశ్వం 1915 అక్టోబర్ 21న అనంతపురం జిల్లా తరిమెల గ్రామంలో జన్మించాడు. శ్రీమతి లక్ష్మమ్మ మీసరగండ ముని రామాచార్యులు వీరి తల్లిదండ్రులు. విశ్వరూపాచారి వీరి పూర్తిపేరు. విశ్వం స్వగ్రామంలో సంప్రదాయ పద్ధతుల్లో తెలుగు , సంస్కృత భాషా సాహిత్యాలను అధ్యయనం చేశాడు. మద్రాసు విశ్వవిద్యాలయంలో విద్వాన్ పరీక్షలో ఉత్తీర్ణులు అయ్యాక విద్వాన్ విశ్వం అని అందరూ పిలవడం ప్రారంభించారు కాశీలోని హిందూ విశ్వవిద్యాలయంలో సంస్కృత భాషలో పరిశోధన చేస్తూ అస్వస్థత వల్ల వదిలేశారు . వేటూరి ప్రభాకర శాస్త్రి ఆధ్వర్యంలో కుమార సంభవం, రఘువంశం , మేఘసందేశం, శిశుపాల వధ , కాదంబరి, కిరాతార్జునీయం , దశకుమార చరిత్ర, రాజతరంగిణి , కథా సరిత్సాగరం వంటి ప్రసిద్ధ సంస్కృత కావ్యాలను సరళమైన తెలుగులోకి అనువదించాడు. 20 ఏళ్ళ వయసులో తన తొలి కావ్యం ' విరికన్నె' తో ప్రారంభించి , విలాసిని , పేదరాలు, మహా శిల్పి, పెన్నేటి పాట, ఒక నాడు , మహా సంకల్పం, మానవుడు వంటి కావ్యాలు మలిచారు. కమ్యూనిస్టు సిద్ధాంతం, ఫాసిజం, రష్యా నాయకులను గురించి వ్యాసాలు రాశారు. నవలలు, కథలు, నాటకాలు అనువదించారు. బాలల కోసం గేయ కథలు రూపొందించారు. సంస్కృతంలో మాట్లాడటం విద్వాన్ విశ్వం కి వేడుక. హైదరాబాదులో ' మీజాన్ పత్రికలో ' ఉప సంపాదకుడిగా 1945లో ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించిన విశ్వం , తర్వాత ప్రజాశక్తి, ఆంధ్రప్రభ సచిత్ర వార పత్రిక, ఆంధ్ర పత్రిక , ఆంధ్రజ్యోతి లలో పనిచేస్తూ , నలుపు – తెలుపు, అవి - ఇవి, ఇవ్వాళ పేర్లతో శీర్షికలు నిర్వహించారు.' మాణిక్యవీణ ' శీర్షికను 24 సంవత్సరాలు నిర్వహించారు. ఆంధ్రప్రభ నుండి పదవి విరమణ చేసిన తరువాత తిరుమల తిరుపతి దేవస్థానం వారి ప్రచురణల1కు ప్రధాన సంపాదకునిగా చివరి వరకు పనిచేశారు.

**<u>ప్రశ్నలు</u>**

1 ) .ఏ భాష మాట్లాడటం విశ్వం గారికి వేడుక .

అ ) తెలుగు ఆ ) సంస్కృతం. ఇ ) కన్నడం ఈ ) మలయాళం

2 ) విశ్వం నిర్వహించిన ప్రసిద్ధ పత్రిక శీర్షిక ఏది.

అ ) మాణిక్యవీణ ఆ ) పెన్నేటి పాట ఇ ) లేపాక్షి బసవయ్య ఈ ) పైవేవీ కాదు

3 ) హైదరాబాదు నుండి వెలువడే ఏ పత్రికలో విద్వాన్ విశ్వం పని చేశారు.

అ ) ఆంధ్రప్రభ ఆ) ఆంధ్ర పత్రిక ఇ ) మీజాన్ పత్రిక ఈ )మీజాన్ పత్రిక

4 ) **మీసరగండ విశ్వరూపాచారి** కి విద్వాన్ విశ్వం అనే పేరు ఎలా వచ్చింది.

అ ) విద్వాన్ పరీక్ష పాస్ అయ్యాక ఆ ) పీయూసీ పాసయ్యాక

ఇ ) ఎస్.ఎస్.ఎల్ సీ. పాసయ్యాక ఈ ) భాషాప్రవీణ పాసయ్యాక

5 ) విద్వాన్ విశ్వం అస్వస్థత వల్ల వదిలేసిన పని ఏమి

అ ) సంస్కృత భాషలో పరిశోధన ఆ ) ఆంధ్రజ్యోతి లో పనిచేయడం

ఇ ) పెన్నేటి పాట రాయడం ఈ ) కమ్యూనిస్టు సిద్ధాంతాలను పాటించడం

**ii) క్రింది గద్యాన్ని చదివి దిగువ ఇచ్చిన ప్రశ్నలకు తగిన సమాధానం ఎన్నుకొని రాయండి. 5×1=5**

ఆంగ్లేయులకు క్రికెట్ మొదలైన ఆటలు ఉన్నట్లు తెలుగువారికి ప్రసిద్ధములైన జాతీయ క్రీడలు తక్కువ .లేవు అన్న ది సత్య దూరం కాదు .వయసు వచ్చిన యువజనులు ఆడునట్టి ఆటలు అరుదు.అట్లని ఆటలు అసలే లేవనికాదు.మన ప్రబంధములలో బాలబాలికలు ఆడు క్రీడలు అనేకము వర్ణి తములు.అట్టివానిలో ఇప్పటికీ చాలా క్రీడలు వాడుకలో ఉన్నవి. సాధారణముగా పూర్వము ఏడెనిమిదేళ్ల నుండి10 ఏళ్లు వచ్చేవరకు మనదేశంలో బాల బాలికలు కలిసి ఆడుకునేవారు. ఇటీవల బ్రిటీష్ యుగములో ఇంగ్లీష్ విద్య వ్యాప్తమైన కొద్ది , బాల బాలికలు వేరు వేరు పాఠశాలలకు పోయి చదువుకున్న కొద్ది పూర్వపు ఆటలు ,ఆచారములు , మీద అభిరుచి క్రమముగా సన్నగిల్లింది . ఆ ఆటలు కూడా చాలా వరకు ఆటలు అనిపించక మూల బడినవి .ఇందువలన ప్రబంధములులో వర్ణించిన,ఒక శతాబ్దం క్రిందటి వరకు వాడుకలో ఉన్న ఆటలు అనేకము ఎలా ఆడతారో ఎవరికీ తెలియదు .అట్టి ఒక్కొక్క ఆటను అయ్యలరాజు నారాయణ అమాత్యులు తన హంసవింశతి కావ్యములో విడివిడిగా అక్కడ అక్కడ చెప్పాడు . ప్రత్యే కంగా ఒక కథలో, సీసమాలికలో ఒక జాబితా ఇచ్చిఉన్నాడు . ఇందువలన మనకు ఆ ఆటల పేర్లు మాత్రమే తెలియును .కానీ వాటిని ఏ విధముగా ఆడుకోవాలో తెలియట్లేదు .వీటిలో కొన్ని ఇంటిలో , మరికొన్ని ఇంటి వెలుపల ఆరుబయట ఆడుకుంటున్నవి. ప్రత్యేకముగా బాలికలు మాత్రమే , బాలురు మాత్రమే ఆడుకొనే ఆటలు లేకపోలేదు. అచ్చన గండ్లు సాధారణముగా బాలికలు ఆడతారు . కోతి కొమ్మచ్చి కేవలం బాలురు ఆడతారు .కుందిగట్టు , కంబాల ఆట, దాగుడుమూతలు,పుట్లచెండు మొదలైనవి బాలబాలికలు ఇరువురు ఆడతారు .ఈ ఆటల్లో చాలా వాటికి పాటలు కూడా ఉన్నాయి .పాటలు పాడుతూ ఆటలు ఆడుట పూర్వపు పద్ధతి .కానీ పూర్వపు ఆటలతోపాటు చాలా పాటలు అంతరించినవి.

ప్రశ్నలు

6 ) మన ప్రబందములలో ఏమి వర్ణించ బడ్డాయి?

అ ) బాలబాలికలు ఆడు క్రీడలు ఆ ) పద్యములు ఇ ) ప్రకృతి ఈ ) నదులు

7 ) .ఇంగ్లీషు విద్య ఎప్పటినుండి వ్యాప్తం అయింది?

అ ) బ్రిటిషువారు నుండి
ఆ ) బహమనీ సుల్తానుల నుండి
ఇ ) పోర్చుగీసు వారినుండి
ఈ ) డచ్చి వారినుండి

8 ) హంస వింశతి కావ్యాన్ని రచించినది.

అ ) అయ్యలరాజు రాభద్రుడు.
ఆ ) అయ్యలరాజు నారాయణ అమాత్యులు.
ఇ ) అయ్యలరాజు రామభద్రుడు
ఈ ) పైవారు ఎవరూ కాదు.

9 ) బాలికలు మాత్రమే ఆడే ఆట

అ ) అచ్చనగండ్లు
ఆ ) కోతి కొమ్మచ్చి
ఇ ) ఖో ఖో
ఈ ) కబడ్డీ

10 ) బాలబాలికలు ఇద్దరు ఆడే ఆటలు ఏవి.

అ ) కుందికట్టు
ఆ ) కంబాలాట
ఇ )దాగిలిమూతలు
ఈ ) పైవన్నీ

## <u>భాగము - బి (వ్యాకరణాంశములు 10 Marks)</u>

**iii ) చందస్సుకు చె దిన ప్రశ్నలలో రెండు ప్రశ్నలకు అడిగిన విధంగా ఇచ్చిన సమాధానములలో సరైన దానిని గుర్తించండి 2×1=2**

11 ) క్రింది వానిలో సూర్య గణం ఏది ?

అ ) న గణం
ఆ ) స గణం
ఇ ) భగణం
ఈ ) తగణం

12 ) తేటగీతి పద్యానికి గణాలు

అ ) ఒక సూర్య గణం, రెండు ఇంద్రగణములు ,రెండు సూర్య గణములు వరుసగా ప్రతి పాదంలో ఉంటాయి.

ఆ ) రెండు సూర్య గణములు ,రెండు ఇంద్ర గణాలు, ఒక సూర్య గణం వరుసగా ఉంటాయి.

ఇ ) అన్ని సూర్య గణములు ఉంటాయి.

ఈ ) అన్ని ఇంద్ర గణములు ఉంటాయి

13 ) తేటగీతి అనే పద్యం దేనికి చెందినది?

అ ) జాతులు
ఆ ) వృత్తములు
ఇ ) ఉపజాతులు
ఈ ) అ , ఇ

**iii ) అలంకారములకు చెందిన ఈ క్రింది ప్రశ్నలలొ రెండు ప్రశ్నలకు సరైన జవాబులను గుర్తించండి 2×1=2**

14 ) శ్లేషాలంకార లక్షణం

అ ) ఒక పదానికి అనేకార్థాలుంటాయి
ఆ ) ఒకే అర్ధ ఉంటుంది
ఇ ) అసలు అర్ధం ఉండదు
ఈ ) పైవేవీ కాదు

15 )" ఆ ఏనుగు నడిచి వచ్చే కొండ యా అన్నట్లు ఉన్న ది" ఇది ఏ అలంకారానికికు ఉదాహరణ

అ ) ఉత్ప్రేక్ష
ఆ ) రూపక
ఇ ) స్వభావొక్తి
ఈ ) అతిశయోక్తి

16 ) " ఉపమానోపమేయములకు అబేధము చెప్పుట " --- ఇది ఏ అలంకార లక్షణం

అ ) శ్లేషాలంకారం ఆ ) అతిశయోక్తి ఇ ) రూపక ఈ ) స్వభావోక్తి

**iv ) సమాసములకు చెందిన ఈ క్రింది ప్రశ్నలలో రెండు ప్రశ్నలకు సరైన జవాబులను గుర్తించండి 2×1=2**

17 ) ఉభయ పదార్థ ప్రాధాన్యము కలది

అ) ద్విగు సమాసం ఆ ) ద్వంద్వ సమాసం ఇ ) బహువ్రీహి ఈ ) తత్పురుష

18 ) ముక్కంటి ఇది ఏ సమాస ఉదాహరణ.

అ ) బహువ్రీహి ఆ ) ద్వంద్వ ఇ ) ద్విగు ఈ ) రూపక

19 ) ద్వంద్వసమాస ఉదాహరణ గుర్తించండి.

అ ) కావ్యకన్యక ఆ ) ద్యావాపృధువులు ఇ ) ప్రశ్నాస్త్రములు ఈ ) పైవన్నీ

**v ) <u>క్రింది జాతీయాలలో రెండు జాతీయాలకు తగిన అర్థాన్ని గుర్తించి రాయండి.</u> 2×1=2**

20 ) కళ్ళు నెత్తి కెక్కుట

అ ) పొగరుగా ఉండుట ఆ) వగరుగా ఉండుట ఇ ) తీరుగా ఉండుట ఈ ) నీరసంగా ఉండుట

21 ) భగీరథ ప్రయత్నం

అ) కార్యాన్ని సాధించే వరకు నిర్విరామంగా కృషి చేయడం ఆ) ఎవరు చెప్పినా గుడ్డిగా వినడం

ఇ) తిరుగులేని శక్తిని ప్రయోగించుట ఈ) నిష్ప్రయోజనం

22 ) ఏనుగు తిన్న వెలగపండు :

అ ) ప్రాణంతో సమానం ఆ ) నిష్ప్రయోజనం ఇ ) తెలియకుండా మాయమగు ఈ ) ఆకర్షించు

**vi ) క్రింది సామెతలలో రెండు సామెతలకు తగిన అర్థాన్ని ఎన్నుకొని రాయండి 2×1=2**

23 ) ఏరు దాటి తెప్ప తగలేసి నట్లు

అ ) అవసరం తీ రిన వెంటనే నిర్లక్ష్యం చేయడం ఆ ) ఉత్తుత్తి మాటలకు పనులు జరుగవు

ఇ ) దాన గుణం కలిగి ఉండటం ఈ ) ముందు వెనుక చూసుకో కుండా మాట్లాడటం

24 ) ముంజేతి కంకణమునకు అద్ద మేల

అ ) చేతికి కంకణం కావాలి ఆ ) చేతికి కంకణం అవసరం లేదు

ఇ ) ప్రత్యక్షం గా కనిపించే దానికి సాక్ష్యం అవసరం లేదు ఈ ) పైవే వి కాదు

25 ) తాచెడ్డకోతివనమెల్లా చెరచినట్లు

అ ) అనుకున్న పని అంచనాలకు మించటం ఆ ) చెడ్డవాడు తన పరిసరాలను పాడుచేస్తాడు

ఇ ) తనవస్తువులను మాత్రమేవిలువైనవిగా భావించినపుడు ఈ ) అల్పులు బలంపుంజు కున్నప్పుడు

## భాగం -- సి.   20 మార్కులు

**పద్య, గద్య, ఉపవాచకములకు చెందిన ప్రశ్నలకు అడిగిన విధంగా జవాబులు వ్రాయుట.**

**20×1=20**

**vii ) క్రింది గద్యభాగ ప్రశ్నలలో ఐదు ప్రశ్నలకు సరైన సమాధానం గుర్తించండి.** **5 x1= 5**

26 ) .మల్లంపల్లి సోమశేఖర శర్మ గారు ఏ పత్రికలో సంపా దకు నిగా పని చేశా రు.

అ ) కృష్ణా పత్రిక ఆ ) దేశమాత ఇ ) మీజాన్ పత్రిక ఈ ) గోల్కొండ పత్రిక

27 ) . భరత ఖండము చక్కని పాడియావు పద్యాన్ని ఆశువుగా చెప్పినది. ?

అ ) చిలకమర్తి ఆ ) దాశరథి ఇ ) శ్రీశ్రీ ఈ ) రాయప్రోలు

28 ) గరిమెళ్ళ సత్యనారాయణ రాసిన పాట ఏ డి

అ ) మా తెలుగు తల్లికీ ఆ ) మాకొద్దీ తెల్ల దొరతనం ఇ ) తేనెల తేటల మాటలతో ఈ ) పైవి ఏవీకాదు

29 ) మల్ల యుద్ధమును తమ వృత్తాంతము లలో ప్రస్తావించి అభివర్ణించిన వారు ఎవరు.

అ ) డచ్చివారు ఆ ) ఐరోపియన్ యాత్రికులు ఇ ) చైనా యాత్రికుల ఈ ) అమెరికా యాత్రికులు

30 ) గుర్రపుస్వారీ లో ఉద్ధండుడైన రెడ్డి రాజు ఎవరు

అ ) దొడ్డా రెడ్డి ఆ ) వెంరెడ్డి ఇ ) వేమారెడ్డి ఈ ) భద్రారెడ్డి

31 ) పహిస్టరీ ఆఫ్ రెడ్డి కింగ్ డం పుస్తక రచయిత

అ ) సోమీపల్లి ఆ ) మల్లంపల్లి ఇ ) అయ్యలరాజు ఈ ) పైవేవీ కాదు

**viii ) ఈ క్రింది పద్యభాగ ప్రశ్నలలో ఐదు ప్రశ్నలకు సరైన జవాబులు గుర్తించండి** **5 x 1= 5**

32 ) కన్యక పాఠ్య భాగము ఏ ఛందస్సులో రాయబడింది.

అ ) తేట గీతి ఆ ) ఆటవెలది ఇ ) ముత్యాలసరాలు ఈ ) సీసం

33 ) అమ్మతనం ముందు ఏది ఓడిపోయింది.

అ ) అమ్మకం తనం ఆ ) చిన్నతనం ఇ ) వంటరి తనం ఈ ) పొగరు తనం

34 ) గురజాడ అప్పారావు గారు రాసిన మీ పాఠ్య భాగము పేరు

అ ) హనుమత్ సందేశం ఆ ) కన్యక ఇ ) గవేషణ ఈ ) తెరిచిన కళ్ళు

35 ) అద్దేపల్లి రామమోహనరావు గారు ఏ భావాలు గల కవి

అ ) విప్లవ ఆ ) అభ్యుదయ ఇ ) కరుణ ఈ ) రౌద్ర

36 ) .పొగచూరిన ఆకాశం కవితా సంపుటిని రాసినది

అ ) అద్దేపల్లి రామోహనరావు ఆ ) దాశరథి ఇ ) జాషువా ఈ )పైవేవికాదు

37 ) పట్టు మేలే రాజు గర్వం ఏమైంది.

అ ) నీళ్లలో కలిసి పోయింది ఆ ) మట్టిలో కలిసి పోయింది ఇ ) లోయలలో పడిపోయింది ఈ ) పైవే వీ కాదు

**ix ) క్రింది ఉపవాచక ప్రశ్నలలో ఐదు ప్రశ్నలకు సరైన జవాబును గుర్తించండి. 5 x1=5**

38 ) కావ్యాలు ప్రధానంగా ఎన్ని రకాలు

అ ) రెండు ఆ ) మూడు ఇ ) నాలుగు ఈ ) ఐదు

39 ) ప్రేక్షకులు ఎక్కువగా ఆదరించేది

అ ) నాటకం ఆ ) నాటిక ఇ ) కావ్యం ఈ ) పురాణం

40 ) శ్రీశ్రీ సినిమా రంగంలో ప్రవేశించిన సంవత్సరం

అ ) 1948 ఆ ) 1949 ఇ ) 1950 ఈ ) 1952

41 ) గవేషణ నాటికలో మొత్తం ఎన్ని పాత్రలు ఉన్నాయి.

అ ) ఆరు ఆ ). ఏడు ఇ ) ఎనిమిది ఈ ) పది

42 ) గవేషణ అనగా?

అ ) వెదకడం ఆ ) మరిచి పోవుట ఇ ) తెచ్చుట ఈ ) ఇచ్చుట

43 ) గవేషణ నాటిక ద్వారా శ్రీ శ్రీ ఏమి ఆశించాడు

అ ) సమాజంలో మార్పు ఆ ) మంచి పేరు ఇ ) ధనం ఈ ) పైవేవీ కాదు

**x ) క్రింది సాహిత్యానికి చెందిన ఏడు ప్రశ్నలలో ఐదు ప్రశ్నలకు ( 5 )వాటికి దిగువన ఇచ్చిన సమాధాన ములలో సరైన దానిని ఎన్నుకొని రాయండి. 5 x1=5**

44 ) .ఖండకావ్యం ప్రక్రియకు అంకురార్పణ చేసిన వారు

అ ) చేమకూర వేంకటకవి ఆ ) రాయప్రోలు సుబ్బారావు ఇ ) దాశరథి ఈ ) విశ్వనాథ

45 ) తెలుగు సాహిత్యంలో తొలి జ్ఞానపీఠ అవార్డు గ్రహీత

అ ) సినారే ఆ ) ఆరుద్ర ఇ ) విశ్వనాథ ఈ ) శ్రీశ్రీ

46 ) తృణకంకణం ఎవరి రచన ?

అ ) పెద్దన ఆ ) ముక్కు తిమ్మన ఇ ) రాయప్రోలు సుబ్బారావు ఈ ) మొల్ల

47 ) చేమకూర వెంకటకవి ఏ శతాబ్ది వాడు

అ ) 17 వ ఆ ) 18వ ఇ ) 16వ ఈ ) 19వ

48 ) చేమకూర వేంకటకవి ప్రసిద్ధ రచన

అ ) విజయ విలాసం ఆ ) రాజ విలాసం ఇ ) హృదయ విలాపం ఈ ) పుష్ప విలాపం

49 ) ఏ దేశ మేగిన ఎందు కాలిడి నా గేయ రచయిత

అ ) విశ్వనాథ ఆ ) రాయప్రోలు ఇ ) శ్రీ శ్రీ ఈ ) తిలక్

50) విశ్వనాథ వారికి జ్ఞానపీఠ అవార్డు లభించిన గ్రంథం పేరేమిటి ?

అ ) రామాయణ కల్పవృక్షం ఆ ) ఏకవీర ఇ ) వేయిపడగలు ఈ ) చెలియలికట్ట

***